స్వాతంత్ర్య సమరయోధుడు సత్యనారాయణ మృతి

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి నివాళి

రేపాల సత్యనారాయణ మృత దేహం వద్ద నివాళులర్పిస్తున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నకిరేకల్, జనవరి 8: స్వాతంత్ర్య సమరయోధుడు, సాయుధ పోరాట యోధుడు రేపాల సత్యనారాయణ ఆదివారం మృతి చెందారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మండలంలోని మంగళపల్లి గ్రామంలో సత్యనారాయణ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో వ్యవసాయం చేస్తూ సమాజ సేవ కోసం సత్యనారాయణ పాటు పడినట్లు తెలిపారు. పెత్తందారి, బానిసత్వం మీద, కుల మతాకతీతంగా కమ్యూనిస్టు భావాలతో పని చేసినట్లు తెలిపారు. ఆయన ఆయన ఆశయ సాధన కోసం అందరూ కృషిచేయాలన్నారు. నివాళులర్పించిన వారిలో కమ్యూనిస్టు నాయకులు, వాకర్స్ సభ్యులు, డాక్టర్లు, న్యాయవాదులు, లయన్స్ క్లబ్ సభ్యులు, కుటుంబ సభ్యులు , గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

- డిండి మండల సమావేశంలో ఎమ్మెల్యే బాలూనాయక్

దేవరకొండ: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలూనాయక్

డిండి, జనవరి 8: ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యంగా ఉండకూడదని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ సునీతాజ నార్దన్‌రావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తుందని ఆరు గ్యారెంటీలను అర్హులకు అందేలా చూడాలని ఆయన అన్నారు. అధికారులు కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా ప్రజలకు జవాబుదారీగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. అనంతరం సర్పంచుల పదవీ కాలం ముగుస్తున్నందున వారికి శాలువా కప్పి సన్మానించారు. సమావేశంలో తాసీల్దార్ తిరుపతయ్య, ఎంపీఓ దానేల్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే బీఎల్ ఆర్‌కు వినతి

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

మాడ్గులపల్లి, జనవరి 8: మండలంలోని ఆగామోత్కూర్ గ్రామ సమస్యలను పరిష్కరించాలని సీపీఎం నాయకులు సోమవారం మిర్యాలగూడలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కమిటీ సభ్యుడు పతాని శ్రీను మాట్లాడుతూ ఇటీవల గ్రామంలో దొంగతనాలు విపరీతంగా జరుగుతున్నాయని, వాటి నివారణకు వెంటనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా పెంచాలని కోరారు. పాలేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని, నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని నిర్మించాలని, ఆగామోత్కూర్– బొమ్మకల్ వాగుల మధ్య మరో చెక్ డ్యాం నిర్మించాలని, ప్రభుత్వ భూమిని ప్లాట్లుగా మార్చి పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. సానుకూలంగా స్పందించిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు. వినతి పత్రం అందచేసిన వారిలో సీపీఎం నాయకులు బంటు రాజు, నకిరేకంటి అభి పాల్గొన్నారు.

ప్రజాపాలన డాటా ఎంట్రీ వేగవంతం చేయాలి : కలెక్టర్ హరిచందన

నల్లగొండలో డాటా ఎంట్రీని పరిశీలిస్తున్న కలెక్టర్ హరిచందన

నల్లగొండ, జనవరి 8 : ప్రజా పాలన కార్యక్రమంలో అభయ హస్తం గ్యారంటీల అమలుకు ప్రజల నుంచి అందిన దరఖాస్తులను వేగవంతంగా డాటా ఎంట్రీ పూర్తి చేయాలని కలెక్టర్ దాసరి హరిచందన ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అభయ హస్తం గ్యారంటీల దరఖాస్తుల డాటా ఎంట్రీని ఆమె పరిశీలించారు. డేటా ఎంట్రీ జనవరి 12 లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆమె వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్, ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఆన్‌లైన్ త్వరగా పూర్తి చేయాలి

మిర్యాలగూడ రూరల్ : ప్రజా పాలనలో గ్రామాల ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను డేటా ఎంట్రీని త్వరగా పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి జూలకంటి వెంకట్ రెడ్డి సూచించారు. ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం పంచాయతీ సెక్రటరీలు, డాటా ఎంట్రీ ఆపరేటర్లతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. డేటీ ఎంట్రీలో ఎలాంటి తప్పులు దొర్లకుండా చూసుకోవాల్సిన బాధ్యత సెక్రటరీ, డేటా ఎంట్రీ ఆపరేటర్ల పై ఉందని అన్నారు. వారం రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ డేటా ఎంట్రీ మొదటి రోజు 1,627 దరఖాస్తులను ఇంట్రీ చేసినట్లు వెల్లడించారు. సమావేశంలో తాసీల్దార్ హరిబాబు, ఎంపీఓ వీరారెడ్డి , కార్యాలయ పర్యవేక్షకుడు కరుణాకర్‌రావు పాల్గొన్నారు.

భూసార పరీక్ష యంత్రాన్ని వినియోగించుకోండి

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : భూసార పరీక్ష యంత్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, జనవరి 8 : నకిరేకల్ పరిధిలోని రైతులందరూ భూసార పరీక్ష యంత్రాన్ని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. నకిరేకల్ వ్యవసాయ మార్కెట్‌లో నకిరేకల్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీకి నాబార్డు తెలంగాణ సహకారంతో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూసార పరీక్ష యంత్రాన్ని వ్యవసాయ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం యంత్రం పనివిధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అధికారుల సూచనలతో రైతులు వాతావరణానికి అనుకూలంగా పంటలు వేసి అధిక దిగుబడులు పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి వాడపల్లి రమేశ్, కౌన్సిలర్లు గాజుల సుకన్య, బానోతు వెంకన్న, కందాల భిక్షంరెడ్డి, నాయకులు బచ్చుపల్లి గంగాధర్‌రావు పాల్గొన్నారు.

గర్భిణులు ప్రశాంతతతో ఉండాలి

గర్భిణులు ప్రశాంతత కలిగి ఉండాలని ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. సోమవారం సువర్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో రామకృష్ణ మఠం, హైదరాబాద్ వారి సౌజన్యంతో ఆర్యజనని ఆధ్వర్యంలో గర్భిణులకు ఆన్‌లైన్ శిక్షణా శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సుమారు 250 మందికి పైగా గర్భిణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్యజనని చైర్మన్ అనుపమ శశిధర్‌రెడ్డి, ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి, జడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేశ్, ఎంపీడీఓ రమేశ్, సీడీపీఓ ఆత్రా అంజుమ్, ఎంపీఓ నాగలక్ష్మీ, రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు పెండెం స్వర్ణలత చంద్రశేఖర్, కోనేటి వెంకటయ్య పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

నార్కట్‌పల్లి : మండలంలోని చిన్నతుమ్మలగూడెంలో రూ. 5లక్షలతో గ్రామ పరిధిలోని ఆవులోని గూడెంలో రూ. 5లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ దూది మెట్ల సత్తయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని చిన్నతుమ్మలగూడెంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరూ హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ముదిరాజ్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

చిట్యాల : ముదిరాజ్ మహాసభ చిట్యాల మండల క్యాలెండర్‌ను ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం ఆవిష్కరించారు. సంఘం మండలాధ్యక్షుడు బుంగపట్ల తిమ్మయ్య, ప్రధాన కార్యదర్శి గుడిసె యాదయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉప్పరబోయిన స్వామి, నక్క రాంబాబేశ్, పందిరి శ్రీనివాసు, సాదుల నరసయ్య పాల్గొన్నారు.

కార్మికులు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- జాతీయ కమిషన్ సభ్యుడు డాక్టర్ పీ.పీ.వావా

సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ కమిషన్‌సభ్యులు డాక్టర్ పీ.పీ వావా

మిర్యాలగూడటౌన్, జనవరి 8: సఫాయికార్మికులకు కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సఫాయి కర్మచారీస్ సొసైటీ జాతీయ కమిషన్ సభ్యుడు డాక్టర్ పీ.పీ.వావా కోరారు. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం సఫాయి కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతకుముందు మున్సిపల్ చైర్మన్ తిరునగరుభార్గవ్ కమిషనర్ పూర్ణచందర్ డాక్టర్ పీ.పీ. వావాకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని కార్మికులను అడిగి తెలుసుకున్నారు. సఫాయి కర్మచారీస్ కోసం కేంద్రప్రభుత్వం ఎలాంటి సెక్యూరిటీ లేకుండా బ్యాంకుల ద్వారా నేరుగా రూ. 15 నుంచి 40 లక్షల వరకు రుణ సదుపాయం అందిస్తుందని తెలిపారు. కార్మికులకు తప్పనిసరిగా మూడు జతల యూనిఫామ్స్ ఇవ్వాలని ప్రతి మూడు నెలలకొకసారీ వైద్య పరీక్షలు జరుపాలని సూచించారు. అవసరమైన నూనె, సబ్బులు,బ్లౌజులు సకాలంలో ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ంద్రప్రభుత్వం అందించే పథకాలను కార్మికులకు వివరించి చైతన్య పరచాలన్నారు.అర్హులైన కార్మికుల కులందరికీ రుణాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో అడ్వజయిర్ గిరింద్రనాథ్,సోషల్ వెల్ఫేర్ ఈడీ శ్రీనివాస్, ఆర్డీఓ చెన్నయ్య, డీఎస్పీ వెంకటగిరి పాల్గొన్నారు.

సఫాయి కార్మికుల ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందజేయాలి

నల్లగొండ: సఫాయి కార్మికులకు కేంద్ర పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సఫాయి కర్మచారి జాతీయ కమిషన్ సభ్యుడు డాక్టర్ పీపీ వావా ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్ నిషేధ చట్టం 2013, సఫాయి కర్మచారీలకు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై కేంద్ర సానాజక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖకు సంబంధించి ఆయన సోమవారం కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్‌తో కలిసి సమీక్షించారు. సమావేశంలో ఎస్సీ కార్పొరే షన్ ఈడీ శ్రీనివాస్, ఆర్డీఓలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు డాక్టర్ వావాను కలెక్టర్ హరిచందన దాసరి మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు.

అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్ల అరెస్ట్

336 కిలోల గంజాయి, డీసీఎం స్వాధీనం

వివరాలు వెల్లడించిన నల్లగొండ ఎస్పీ చందనా దీప్తి

విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలు తెలుపుతున్న ఎస్పీ చందనాదీప్తి

నీలగిరి, జనవరి 8 : అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న నలుగురు అంతర్రాష్ట్ర స్మగ్లర్లను అరెస్టు చేసి వారి నుంచి డీసీఎం, మూడు సెల్‌ఫోన్లు, సుమారు రూ.84 లక్షల విలువైన 336 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు నల్లగొండ ఎస్పీ చందనా దీప్తి తెలిపారు. సోమవారం నల్లగొండలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా నిరంతర నిఘాలో భాగంగా సోమవారం తెల్లవారుజామున విశ్వసనీయ సమాచారం మేరకు నాగార్జునసాగర్‌లో విజయపురి పోలీస్ స్టేషన్ ఎస్ఐ సంపత్ తన సిబ్బందితో కలిసి ఆంధ్రా–తెలంగాణ సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలు చేపట్టారన్నారు. ఈక్రమంలో ఒక డీసీఎం(MH 24 AU 5425)లో కూరగాయల ట్రేలతో రావడంతో అనుమానం వచ్చి వాహనాన్ని నిలిపివేయగా, అందులోని వ్యక్తులు పారిపోయేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. వారిని పట్టుకుని విచారణ చేయగా మహారాష్ట్రకు చెందిన జ్ఞానోబా అమోల్ ఘోరే, సంగమేశ్వర సదాశివ జంగనే, ఖయ్యూమ్ ఇషాకే, కర్ణాటకకు చెందిన గణపతి బసవరాజ్ సోనాల్‌గా గుర్తించినట్లు తెలిపారు. డ్రైవర్‌గా పనిచేసే జ్ఞానోబా అమోల్ ఘోరేకు నిజామాబాద్‌కు చెందిన గంజాయి వ్యాపారి జయపాల్‌తో పరిచయం ఏర్పడిందని, ఈ క్రమంలో డబ్బులకు అశపడ్డ ఘోరే విజయనగరం నుంచి గంజాయి తీసుకొని మహారాష్ట్రలో అమ్మించేందుకు రూ.లక్ష డీల్ కుదుర్చుకుని తన పాత స్నేహితులైన ముగ్గురితో కలిసి రెండ్రోజుల క్రితం విజయనగరం వెళ్లి పోలీసులకు అనుమానం రాకుండా ఉండేందుకు కూరగాయల లోడ్‌గా మార్చుకుని మధ్యలో గంజాయి ప్యాకెట్లను పెట్టినట్లు తెలిపారు. వీరు వరంగల్ మీదుగా వస్తే పట్టుబడుతామని గ్రహించి మాచర్ల మీదుగా వస్తుండగా అనుమానంతో డీసీఎంను తనిఖీ చేశారన్నారు. అందులో బ్రౌన్ కలర్ టేపు చుట్టి ఉన్న 168 ప్యాకెట్లను(సుమారు 336 కిలోల గంజాయి)స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. జయపాల్ అనే వ్యక్తి పరారీలో ఉన్నాడని, అతన్ని కూడా త్వరలోనే పట్టుకుంటామని చెప్పారు.

లచ్చమ్మ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పరామర్శ

చందంపేట, జనవరి 8 : బీఆర్ఎస్ చందంపేట మండలాధ్యక్షుడు ముత్యాల సర్వయ్య తల్లి లచ్చమ్మ సోమవారం మృతి చెందారు. దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ కంబాలపల్లి గ్రామంలో ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతావత్ బీల్యానాయక్, మాజీ ఎంపీపీ గోవిందుయాదవ్, నాయకులు శంకర్‌నాయక్, రామకృష్ణ, పొలగోని సత్యనారాయణ, శ్రీనివాస్‌గౌడ్, పరమేశ్‌యాదవ్ ఉన్నారు.

సర్వయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సర్వయ్య

'బోయినపల్లి వినోద్‌కుమార్‌పై ఆరోపణలు అవాస్తవం'

వేములపల్లి, జనవరి 8: తెలంగాణ ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు, కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్‌పై సోషల్ మీడియాలో అసత్య ఆరోపణలు చేయడం తగదని పీఏసీఎస్ చైర్మన్ గడ్డం స్పురదర్‌రెడ్డి అన్నారు. సల్కునూరు పీఏసీఎస్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వినోద్‌కుమార్ అన్న కూతురుకి విద్యుత్‌శాఖలో ఉద్యోగం ఇప్పించుకోని ఇంట్లో ఉంచి జీతం ఇస్తున్నారని కొంతమంది బీజేపీ, కాంగ్రెస్ నాయకులు దుష్ప్రచారం చేయడం సిగ్గు చేటన్నారు. అసలు వినోద్‌కుమార్‌కు అన్న లేరని, దగ్గర బంధువుల్లో కూడా ఎవరూ లేరన్నారు.

ఎంపీఎల్ విస్తరణ పనులు నిలిపివేయాలని వినతి

తాసీల్దార్ వినతిపత్రం అందజేస్తున్న వెల్మినేడు గ్రామస్తులు

చిట్యాల, జనవరి 8 : ఎంపీఎల్ కంపెనీ విస్తరణ కోసం నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణను నిలిపివేయాలని కోరుతూ వెలిమినేడు గ్రామస్తులు సోమవారం తాసీల్దార్‌కు దశరథకు వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే ఈ కంపెనీ వల్ల ఈ ప్రాంతంలో వాయుకాలుష్యం ఏర్పడి ప్రజలు , మూగజీవాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కంపెనీని విస్తరిస్తే మరిన్న ఇబ్బందులు ఎదుర్కొంటామని ఆ వినతిపత్రంలో వివరించారు. విస్తరణకు సంబంధించిన పనులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. వినతపత్రం అందజేసిన వారిలో బైకాని నాగరాజు, నల్లగంటి నర్సింహారెడ్డి, దుర్గం లింగస్వామి, వడ్డేపల్లి చింటూ, బైకాని స్వామి పాల్గొన్నారు.

గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

- తిప్పర్తి జడ్పీటీసీ పాశం రాంరెడ్డి

మామిడాలలో క్రికెట్ పోటీల ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీటీసీ రాంరెడ్డి

తిప్పర్తి, జనవరి 8 : క్రీడ పోటీల్లో క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని తిప్పర్తి జడ్పీటీసీ పాశం రాంరెడ్డి సూచించారు. సంక్రాంతిని పురస్కరించుకుని మండలంలోని మామిడాల గ్రామంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల స్నేహపూరిత వాతావరణం నెలకొంటుందని, దేహదారుఢ్యం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బి.నాగమణి, ఎంపీటీసీ సిరివెన్నెల, నాయకులు చింతకుంట్ల రవీందర్‌రెడ్డి, పాదూరి శ్రీనివాస్‌రెడ్డి, ఈదయ్య పాల్గొన్నారు.

నేషనల్ యూత్ డేలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి

రామగిరి, జనవరి 8: హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ఆధ్వర్యంలో యువత, విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసే ఉద్దేశంతో పలు కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆ సంస్థ బాధ్యులు రామదాసు వెంకటచారి తెలిపారు. సోమవారం నల్లగొండలోని చర్లపల్లిలోని డీవీఎం విద్యాశిక్షణ కళాశాలలో అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలను అమలు చేసే విధంగా ఈనెల 12న నేషనల్ యూత్ డే వేడికగా కార్యక్రమం చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిలో భాగంగా ప్రతి యువత, విద్యార్థులు ప్రత్యేక లింక్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అందులో అభ్యర్థి పేరు, ఈ మెయిల్ నమోదు చేసి ఉచితంగా https://heartfulness.org/youth unite/రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ అయిన వారి కమ్యూనికేషన్ స్కిల్స్ పలు అంశాల్లో ఆన్‌లైన్‌లో ఏడాది పాటు ఉచితంగా శిక్షణ అందజేస్తామని పేర్కొన్నారు.

రేపటి నుంచి ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

శాలిగౌరారం, జనవరి 8: మండలంలోని బైరవునిబండ గ్రామంలో ఈనెల 10 నుంచి 17 వరకు ఉమామహేశ్వర క్రికెట్ అసోసియేషన్ అధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. జట్ల వివరాలను నమోదు చేసుకునేందుకు ఫోన్ నంబర్లు 9948468707, 9959 85734 సంప్రదించాలని కోరారు.

12 కనగల్ మండల సమావేశం

నల్లగొండ సిటీ, జనవరి 8: కనగల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 12 నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసమావేశానికి మండల స్థాయి అధికారులు తమ నివేదికతో సకాలంలో హాజరు కావాలని సూచించారు.

పట్ట భద్రులు ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి

దేవరకొండ/ చందంపేట, జనవరి 8 : నల్లగొండ, ఖమ్మం– వరంగల్ పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు నమోదు చేసుకోవాలని చందంపేట తాసీల్దార్ రాములు, దేవరకొండ డిప్యూటీ తాసీల్దార్ ముబిన్ సోమవారం వేర్వేరు ప్రకటనలో సూచించారు. నవంబర్ 2023 నాటికి డిగ్రీ పూర్తి చేసిన వారు వచ్చే నెల ఫిబ్రవరి 6లోపుగా ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు.

మున్సిపల్ కాంప్లెక్స్ దుకాణాలకు టెండర్లు పిలవాలి

మిర్యాలగూడ, జనవరి 8: పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్‌లో 92 దుకాణాలకు టెండర్లు పిలువాలని కోరుతూ బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీఓకు సోమవారం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ పట్టణంలోమున్సిపల్ కాంప్లెక్స్ షాపుల్లో దళారీ వ్యవస్థను నిర్మూలించాలన్నారు. కార్యక్రమంలో నర్సింహ, చిలుకల మురళి, నరేశ్, గంగాధర్, గోపి, రాములు పాల్గొన్నారు.

జంగాల కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి

- మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి

చిట్యాల, జనవరి 8: మున్సిపాలిటీ 2వ వార్డులోని జంగాల కాలనీ మౌలిక వసతులను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి అన్నారు. ఆ కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు, మురుగు కాల్వ నిర్మాణ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జంగాల, కుంచెరకల కాలనీలు వెనుకబడి ఉన్నాయని ఆ ప్రాంతాల్లో అన్ని సౌకర్యాలు కల్పించడానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు . ఆయన వెంట కౌన్సిలర్ కోనేటి కృష్ణ, ఇబ్రహీం, పాలశివ, బొబ్బలి రాంరెడ్డి, సల్ల రాజు, మెట్టు మనోహర్, ఉన్నారు.

పీఆర్టీయూ జిల్లా కార్యవర్గం

రామగిరి, జనవరి 8: పీఆర్టీయూ తెలంగాణ జిల్లా కార్యవర్గాన్ని ఆ సంఘం రాష్ట్ర కమిటీసోమవారం ప్రకటించింది. జిల్లా అధ్యక్షుడిగా చిలుముల బాల్‌రెడ్డి(జీపశాస్త్రం– జడ్పీ హైస్కూల్, నక్కపల్లి), జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొడదల శంకర్(ఎస్‌జీటి – ఎంపీపీఎస్ వడ్డెరగూడెం,) లను రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు గార్లపాటి ఉమాకర్‌రెడ్డి, డాక్టర్ పర్వతి సత్యనారాయణ ఏకగ్రీవంగా నియామకయ్యారు. అలాగే జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా కందిమల్ల కృష్ణారెడ్డిని ప్రకటించారు.

మండల సమగ్రాభివృద్ధికి సహకరించాలి

- అనుముల ఎంపీపీ సుమతీ పురుషోత్తం

హాలియాలో మాట్లాడుతున్న ఎంపీపీ సుమతి

హాలియా, జనవరి 8 : అనుముల మండల సమగ్రాభివృద్ధికి అధికారులు సహకరించాలని ఎంపీపీ సుమతీ పురుషోత్తం కోరారు. ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం జ ప్రజాప్రతినిధులతో కలసి వివిధ ప్రభుత్వ శాఖల్లో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పనుల పురోగతిని, అధికారులు పన